# ఈ–కామర్స్‌ను మరింత సమ్మిళితం చేసేలా మూడు నూతన ప్రాంతీయ భాషలలో ఇంటర్‌ఫేస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన ఫ్లిప్‌కార్ట్

- వినియోగదారులకు ప్రాంతీయ భాషలలో ఈ–కామర్స్ అనుభవాలను అందించేందుకు తమిళం, తెలుగు, కన్నడ భాషలలో పరిచయం
- భారతదేశం కోసం తీర్చిదిద్దిన ఈ సాంకేతిక అద్భుతాన్ని ఫ్లిప్‌కార్ట్ యొక్క అంతర్గత ఇంజినీర్ల బృందం అభివృద్ధి చేసింది
- వినియోగదారుల కోసం భాషా అవరోధాలను తగ్గించేందుకు సహాయపడుతూ 5.4 మిలియన్లకు పైగా పదాలను తర్జుమా చేసింది

బెంగళూరు, జూన్ 24,2020 ః భారతదేశంలో అభివృద్ధి చెందిన ఈ–కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ నేడు తమ వేదికపై మూడు ప్రాంతీయ భాషలు – తమిళం, తెలుగు, కన్నడ– ఇంటర్‌ఫేస్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆన్‌లైన్ వాణిజ్యాన్ని మరింత సమ్మిళితంగా తీసుకురావడంతో పాటుగా భారతీయ ప్రాంతీయ భాషా వినియోగదారులకు దీనిని అందుబాటులో తీసుకురావాలనే లక్ష్యంలో ఇది ఓ భాగం. ఈ ఆవిష్కరణ ద్వారా, స్థానిక భాషలలో మాట్లాడే వినియోగదారులకు ఈ–కామర్స్ వినియోగించడంలోని అవరోధాలను తగ్గించడం సాధ్యమవుతుంది.  గత సంవత్సరం హిందీ భాషలో ఇంటర్‌ఫేస్ ఆవిష్కరణ అనుసరించి ఈ నూతన ప్రాంతీయ భాషల ఇంటర్‌ఫేస్‌ను ఫ్లిప్‌కార్ట్ యొక్క స్థానికీకరణ మరియు తర్జుమా వేదికపై నిర్మించారు. ఇది వినియోగదారులకు పూర్తి సౌకర్యవంతంగా సంపూర్ణమైన ఈ–కామర్స్ ప్రయాణాన్ని అతి సులభంగా తమ స్థానిక భాషలలో చేయడాన్ని సాధ్యం చేస్తుంది.

మూడు స్థానిక వ్యాపారిక భాషలలో వినియోగాన్ని ఆవిష్కరించడమన్నది, ఈ–కామర్స్ లావాదేవీల నిర్వహణలో వినియోగదారుల యొక్క పలు క్లిష్టతలను పరిష్కరించే దిశగా అత్యాధునిక ఆవిష్కరణలను అభివృద్ధి చేయాలనే ఫ్లిప్‌కార్ట్ యొక్క ఆవిష్కరణలకు అనుగుణంగా ఉంటుంది. పరిశ్రమ నివేదికల ప్రకారంా, భారతీయ భాషా ఇంటర్నెట్ వినియోగదారులు,  2021 సంవత్సరం నాటికి మొత్తం భారతదేశపు ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్యలో దాదాపు 75% ఉంటారని అంచనా.

వృద్ధి చెందుతున్న భాషా వినియోగదారులు, మరీ ముఖ్యంగా చిన్న పట్టణాల నుంచి ఎక్కువగా ఉండటం చేత, ప్రాంతీయ భాషలలో మరింత వ్యక్తిగతీకరించిన అనుభవాలను అందించడమనేది అత్యంత ప్రాధాన్యతాంశం అయింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులు అనుసంధానిత ఆన్‌లైన్ షాపింగ్ అనుభవాలను తమ సొంత భాషలలో పొందేందుకు సైతం ఇది వీలు కల్పిస్తుంది. వృద్ధి చెందుతున్న ఫ్లిప్‌కార్ట్ వినియోగదారుల సంఖ్యతో పాటుగా ప్రాంతీయ భాషా లిపి స్వీకరణ పరంగా దక్షిణాది రాష్ట్రాల వాటా అధికంగా ఉండటం చేత ప్రాంతీయ భాషా ఇంటర్‌ఫేస్‌లు ఈ–కామర్స్‌ను మరింత సమ్మిళితం చేయడంలో సహాయపడతాయి.




వినియోగదారుల పరిశోధన ః

వినియోగదారులకు కొనుగోలు అనుభవాలను మరింత అనుసంధానితంగా మార్చేందుకు అనువాద పదాలతో పాటుగా లిప్యంతరీకరణ పదాల సమ్మేళనంగా నూతన భాషా ఇంటర్‌ఫేజ్‌లు ఉంటాయి. వినియోగదారులు వారి సొంత భాషలో ప్లాట్‌ఫామ్‌తో సంభాషించడానికి మరియు కొనుగోలు నిర్ణయాలలో స్వతంత్ర్యతను ప్రోత్సహించడానికి వీలు కల్పించే వేదికను అభివృద్ధి చేయడానికి బృందానికి సహాయపడే రీతిలో అంతర్దృష్టులను అందించడానికి చాలా నెలలుగా నిర్వహించిన ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనాన్ని అనుసరించి ఇది ఉంటుంది.

సేలం, విశాఖపట్నం, మైసూర్ లాంటి పలు నగరాలలో పార్టిస్పెంట్స్‌తో నిర్వహించిన సమావేశాలతో పాటుగా ఈ ప్రాంతాలలో విభిన్నమైన భాషా ప్రవర్తనలకు సంబంధించిన అంతర్దృష్టులను సైతం పొందడంలో ఈ ఎథ్నోగ్రఫీ అధ్యయనం సహాయపడింది మరియు ఆసక్తికరమైన అంతర్దృష్టులను అమలు చేసేందుకు సైతం ముందుకు తీసుకువచ్చింది. దీనిలో భారీ స్థాయిలో 5.4 మిలియన్ పదాలు ఉత్పత్తి ప్రమాణాలు, బ్యానర్లు, చెల్లింపుల పేజీలు ఈ మూడు భాషలలో ఉంటాయి.

కళ్యాణ్ కృష్ణమూర్తి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ – ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ మాట్లాడుతూ "గత సంవత్సర కాలంలో, మేము బహుళ పరిష్కారాలను వాయిస్, వీడియో కింద పరిచయం చేశాం మరియు ప్రాంతీయ భాషలలో పరిచయం చేయడం ద్వారా లక్షలాది మంది వినియోగదారులు ఈ–కామర్స్‌ను స్వీకరించేలా చేశాం. భాషను, అర్థమయ్యే రీతిలో అందించడాన్ని మేము నమ్ముతున్నాం. భాషా అవరోధాల కారణంగా దూరంగా ఉన్న లక్షలాది మంది వినియోగదారులను చేరుకోవడానికి ఇది ఓ అవకాశంగా నిలుస్తుంది. దేశీయంగా అభివృద్ధి చెందిన ఈ–కామర్స్ మార్కెట్‌ప్లేస్‌గా, మేము భారతదేశాన్ని అర్థం చేసుకున్నాం. అలాగే దీని వైవిధ్యతనూ విభిన్నంగా చూడటంతో పాటుగా సుదీర్ఘకాలంలో మార్పు తీసుకువచ్చే సామర్థ్యం కలిగిన ఉత్పత్తులను నిర్మించాం. హిందీ, ఆంగ్లంతో పాటుగా తమిళ, తెలుగు, కన్నడ

ఇంటర్‌ఫేస్‌లను పరిచయం చేయడమన్నది భారతదేశంలో ఈ–కామర్స్‌ను అందరికీ చేరువ చేయాలనే మా లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశగా ఓ అర్థవంతమైన అడుగుగా నిలువనుంది” అని అన్నారు.

జయేంద్రన్ వేణుగోపాల్, చీఫ్ ప్రొడక్ట్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్, ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ “దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ–కామర్స్ మార్కెట్ ప్లేస్‌గా, మా భారత్ వినియోగదారులకు సాధికారిత కల్పించేందుకు మరియు ఈ–కామర్స్‌కు తొలి సారి వచ్చిన వినియోగదారులకు లావాదేవీలను అతి సులభంగా చేసేందుకు స్థానిక ఇంటర్‌ఫేస్‌కు విస్తరించాల్సిన ఆవశ్యకతను  ఫ్లిప్‌కార్ట్ అర్థం చేసుకుంది. నేడు, దాదాపు 58% మంది వినియోగదారులు టియర్ –2 నగరాలు మరియు ఆ పైన ప్రాంతాల నుంచి ఉంటున్నారు మరియు తమిళ, తెలుగు, కన్నడ భాషలలో నూతన ఇంటర్‌ఫేస్ తో పాటుగా హిందీ (గత సంవత్సరం పరిచయం చేశారు)తో మేము మరింతగా ఈ–కామర్స్ ప్రయాణాన్ని  వృద్ధి చేయడంతో పాటుగా దీనిని మరింత సరళవంతంగా, వ్యక్తిగతంగా తీర్చిదిద్దగలం” అని అన్నారు.

ఫ్లిప్‌కార్ట్‌పై నూతన మూడు భాషా ఇంటర్‌ఫేస్‌లను 9 నెలల క్రితం హిందీ ఇంటర్‌ఫేస్‌ను పరిచయం చేసిన అనంతరం అభివృద్ధి చేయడం జరిగింది. హిందీ భాష ఇంటర్‌ఫేస్‌ను అద్భుతంగా స్వీకరించారు. ప్రతి భాషకూ వైవిధ్యమైన లక్షణాలు ఉండటం చేత ఫ్లిప్‌కార్ట్ యొక్క ఇంజినీర్ల బృందం పలు సాంకేతిక సవాళ్లను యుఐ మరియు ప్లాట్‌ఫామ్ ఆర్కిటెక్చర్ పరంగా ఎదుర్కొని అధిగమించారు.

## About the Flipkart Group

The Flipkart Group is one of India’s leading digital commerce entities and includes group companies Flipkart, Myntra, and PhonePe. Started in 2007, Flipkart has enabled millions of consumers, sellers, merchants and small businesses to be a part of India’s e-commerce revolution. With a registered customer base of over 200 million, offering over 150 million products across 80+ categories. Our efforts to democratize e-commerce in India, drive access and affordability, delight customers, create lakhs of jobs in the ecosystem and empower generations of entrepreneurs and MSMEs has driven us to innovate on many industry firsts. Flipkart is known for pioneering services such as Cash on Delivery, No Cost EMI and easy returns – customer-centric innovations that have made online shopping more accessible and affordable for millions of Indians. Together with Myntra, which holds a prominent position in the online fashion market, and PhonePe, India’s fastest growing digital payments platform, the Flipkart Group is steering the transformation of commerce in India through technology.

**For more details contact: media@flipkart.com**

*KPMG-Google Indian languages- Defining India’s Internet report